నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023
NAGARKURNOOL
పేజీలు PAGES : 12




మంత్రి కేటీఆర్, విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న శ్రీకాంత్ భీమ

## అచ్చంపేటలో బీజేపీకి షాక్

- మంత్రి కేటీఆర్, విప్ గువ్వల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శ్రీకాంత్ భీమ
- బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తా
- అచ్చంపేట అభివృద్ధికి కలిసి పనిచేస్తాం
- శ్రీకాంత్ భీమ వెల్లడి

12



కల్వకుర్తిలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ

- మూడోసారి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- సీఎం కేసీఆర్ సభను అట్టహాసంగా నిర్వహిస్తాం
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

12

## ప్రజాసేవే లక్ష్యం

- పల్లెల్లో ప్రగతి పరుగులు పెట్టించాం
- బీడు భూముల్లో సాగునీరు పారిచ్చాం
- మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- 19న లక్ష మందితో సీఎం కేసీఆర్ సభ
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

12



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీరం

## అభివృద్ధి చేశా.. ఆదరించండి

- జూపల్లి నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు
- కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

12

- సీఎం కేసీఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు
- ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యే మర్రి అడుగులు

5లో..

నాగర్‌కర్నూల్ అభివృద్ధికి కాణాచిలా మారింది. తెలంగాణ ఏర్పాటుతో జిల్లాగా మారడంతో ఊహించని స్థాయిలో ప్రగతి పరుగులు పెడుతున్నది. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నియోజకవర్గ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేశారు. రికార్డు స్థాయిలో అభివృద్ధికి బాటలు వేయడంతో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఎంజీకేఎల్ఐ, పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా 5.73 లక్షల ఎకరాల నుంచి 8.89 లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరగనున్నది. బీడు భూముల్లో కృష్ణమ్మ జలతాండవం చేస్తుండడంతో పచ్చని మాగాణులను తలపిస్తున్నాయి. త్వరలో సాగునీరు పుష్కలం కానుండగా ఈ ప్రాంతం మరో కోనసీమను తలపించనున్నది. అలాగే రూ.160 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటైంది. దీంతో పేదల చెంతకే కార్పొరేట్ వైద్యం అందనున్నది. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు గురుకుల పాఠశాలలు, కళాశాలను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నది. తాగునీటితో పాటు రవాణా, ఇతర రంగాల్లో ఖ్యాతిని చాటేలా అభివృద్ధి జరుగుతున్నది. ఇక జిల్లా కేంద్రంలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మినీ ట్యాంక్‌బండ్ సొగబులు కొత్త అందాన్ని తీసుకొచ్చాయి. దీంతో దశాబ్దాల్లో జరగని అభివృద్ధి పదేళ్లలోపే జరగడం విశేషం.

– నాగర్‌కర్నూల్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

# ప్రగతికి కాణాచి కందనూలు



పాలమూరు హెడ్‌రెగ్యులేటరీని ముంచెత్తిన కృష్ణమ్మ

- జిల్లా ఏర్పాటుతో మారిన ముఖచిత్రం
- సాగునీటిలో విప్లవాత్మక మార్పునకు శ్రీకారం
- ఎంజీకేఎల్ఐతో సాగులోకి బీడు భూములు
- పాలమూరు ప్రాజెక్టుతో ఇక సస్యశ్యామలమే..
- రూ.160 కోట్లతో మెడికల్ కళాశాల ఏర్పాటు
- జిల్లాకే ఐకానిక్‌లా మినీ ట్యాంక్‌బండ్



నాగర్‌కర్నూల్‌లోని కలెక్టరేట్